**మొదటి తరం స్త్రీ భర్త పాదాల దగ్గర తన వ్యక్తిత్వాన్ని చంపుకుని బ్రతికింది. రెండవ తరం స్త్రీ ఆ బంధాన్ని చంపేసి, తన వ్యక్తిత్వాన్ని బ్రతికించుకుంది. రెండు తరాల మధ్య వున్న తేడా యేమిటి?**

"ఏమే భాను, ఏమిటి రాస్తున్నావు?" కోపంగాను, బాధగాను అడిగింది కమలమ్మ.

"ఉత్తరం...."

"ఎవరికి....?" అధికారంగా అడిగింది.

"ఇంకెవరికి. నీ అల్లుడికే...."

"ఏం రాస్తున్నావు?"

"నీతో చెప్పాలా?" హేళనగా అడిగింది భాను.

"ఏమే, నీకెంత తలపొగరే! కన్నతల్లితో అట్లాగేనా మాట్లాడేది....?"

"తరువాత సావకాశంగా చదివి వినిపిస్తాను. ఇందులో పెద్ద రహస్యాలు ఏం లేవు. ఇదివరకే నీతో చెప్పిన విషయమే రాస్తున్నాను. దాన్ని మళ్ళీ చదివి వినిపిస్తే పిచ్చి గంతులేస్తావని భయపడుతున్నాను."

"నే వేసే పిచ్చిగంతులు నీకో లెక్కా?"

"మరెందుకు నేనేం రాశానో తెలుసుకోవాలనుకుంటున్నావు?"

"నీమీద నాకున్న బాధ్యత, కన్నతల్లికి నాకా మాత్రం హక్కు లేదా?"

తల్లికి సమాధానం చెప్పకుండా వూరుకున్నది భానుమతి. పెన్ మూసేసి తల్లి వంక చూస్తూ "అమ్మా నువ్వనేదేమిటి? వాడితో కలిసుండి కాపురం చెయ్యమంటావు, అంతేనా?"

భర్తని 'వాడు వీడు' అని మర్యాద హీనంగా సంబోధించడం ఇష్టంలేని దానికి మల్లే "నీకెంత తలపొగరే. కట్టుకున్న మొగుడ్ని మర్యాద లేకుండా 'వాడ'ని అంటావా?" అని కోపంగా అడిగింది.


భానుమతి తల్లి కోపం నవ్వు కలిగించింది. "అమ్మా నీ అల్లుడికి వేరే ఏ విధమైన అర్హతలు లేకపోయినా నాకంటే నాలుగేళ్ళు పెద్దవాడు. ఆ ఒక్క కారణానికి మాత్రం నేను 'వాడ'ని అననులే! కాని నువ్వు నాన్న కాళ్ళమీదపడి నమస్కారాలు చేసినట్లు మాత్రం నేను చెయ్యను." అని సమాధానం చెప్పి పకపకనవ్వింది భాను. కూతురి నవ్వు తల్లికి ఇంకా కోపం తెప్పించడమే కాకుండా, ఆమె చెప్పిపొడుపు మాటలకు మొహం బాధతో ముడుచుకుపోయింది.

"నమస్కారం చేసినందువల్ల నీకేం తక్కువైపోదులే!"

"నాకేం తక్కువ కాదుగాని, ఆయనకి పొగరెక్కువైపోతుంది. ఆడవాళ్ళంతా నీకు మల్లే నమస్కారాలు చేసి చేసి మగాళ్ళందరిని పొగరుబోతువాళ్ళుగా తయారు చేసి పెంచుతున్నారు."

"చాల్లే! నోరుముయ్యివూరుకుంటూంటే. నోరు ఎక్కువైపోతున్నది. పిల్లలు లేరు లేరని- పిల్లలకోసం తీర్థయాత్రలు చేసినందుకు ఆఖరికి యిట్లాంటి మొండిది నా కడుపున పుట్టింది."

"అమ్మా నన్ను కన్నందుకు బాధపడాల్సింది నువ్వుకాదమ్మా నేను .నేనూ....!"




ఆ మాట అని భాను మళ్ళీ నవ్వేటప్పటికి కమలమ్మ అక్కడనుంచి లేచి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

గడపమీద తల పెట్టుకు పడుకున్న కమలమ్మకి తను కొత్తచీర కట్టుకున్నప్పుడల్లా భర్తకు నమస్కారం చెయ్యడం, కూతురు ఎగతాళి చేసింది తల్చుకుని తన్ని అవమానించినట్టుగా బాధపడి కళ్ళనీళ్ళు పెట్టుకున్నది.

ఈ కాలపు ఆడపిల్లలు ఇంగ్లీషు చదువులు చదువుకుని, ఒళ్ళూపై తెలీకుండా పొగరెక్కి తిరుగుతున్నారు. ఆడపిల్లలకు కాలేజీ చదువులు అక్కరలేదని మన పెద్దవాళ్ళు పెట్టిన చట్టం ఎంతో న్యాయమైనదే! అప్పుడే మగవాడికి లొంగి వుంటుంది. మగవాడు ఏవో తప్పులు చేస్తాడు. అంతమాత్రాన కాపురాన్ని పాడు చేసుకుంటారా- అనుకుంటూ ఏదో నిర్ణయానికి వచ్చినదానికిమల్లే పడుకున్నదల్లా గబుక్కున లేచి కూర్చుని జారిపోయిన జుట్టు ముడేసుకుని మళ్ళీ కూతురితో ఏదో చెప్పాలని హాలులోకి వచ్చింది కమలమ్మ.

"భానూ- ఇదంతా నీకు ఎగతాళిగాను, ఆట మాదిరిగాను వున్నది. నాకు మాత్రం ఇది ఎందాకా వెడుతుందోనని కడుపులో కెలుకుతున్నది. ఆడవాళ్ళకు ఇంత తలబిరుసుతనం పనికిరాదు. నీకు మల్లేనే నేను మొండితనంగా మీ నాన్నగారితో కాపురం చెయ్యనని పట్టుపట్టి వున్నట్టయితే ఏం జరిగి వుండేదో ఆలోచించి చూడు."

"ఏం జరిగేదా? యిట్లాంటి కూతురు నా కడుపున పుట్టి వుండకూడదని యిదాంక అన్నావే! ఆ మాట అనే అవసరం ఈ

రోజున వచ్చేది కాదు."


"ఏమిటీ?...."

"ఏం యింకా విడమర్చి చెప్పాలా?" కమలమ్మ మొహం అవమానంతో యెర్రగా కందిపోయింది.

"భానూ. తల్లి మనస్సు యిట్లా బాధ పెట్టడం మంచిదికాదు. ఆ వుత్తరంలో ఏం రాశావో చెప్పు...."

"అదుగో ఆ టేబులుమీద వుంది. ఇంకా అంటించలేదు. అది ప్రేమలేఖకాదు. తీసి కెళ్ళి నువ్వే చదువుకో."

# తరాల పోరాటం



ఎ. సువర్ణ

కమలమ్మ సందేహిస్తూనే ఆ ఉత్తరం తీసుకుని వంటింట్లోకి వెళ్ళి కళ్ళకి జోడు పెట్టుకుని మడత విప్పి చదవడం మొదలు పెట్టింది.

"మీ ఉత్తరం అందింది." సంబోధన ఏం లేకుండా ఉత్తరం మొదలుపెట్టిన కూతుర్ని "మర్యాద తెలీని అడ్డగాడిద" అని మనస్సులోనే తిట్టుకుని మిగతా ఉత్తరాన్ని చదువుతోంది.

"ఆరు సంవత్సరములనుంచి కన్నెత్తి చూడకుండా పన్నెత్తి పలకరించకుండా మీకు హఠాత్తుగా నామీద ప్రేమ పుట్టు కొచ్చిన కారణం నాకు బాగా తెలుసు. మీ స్వార్థబుద్ధి నాకు బాగా అర్థం అయింది. మీ స్వార్థం నెరవేరడానికి నేనెంతమాత్రం సహాయపడను. మీరేం చెయ్యదల్చుకున్నారో చేసుకోండి. 'జరిగిపోయినదంతా మరచిపొమ్మని. వ్రాసినదంతా వుత్త నటన అని తెలుసుకోలేనంత చిన్న పిల్లను కాను. ఇంక పైన నా జీవితంలో మీరు ప్రవేశించడం నాకు ఎంతమాత్రం ఇష్టం లేదు. మీ నుంచి విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. అందుకవసరమైన వకీలు నోటీసు త్వరలోనే మీకు అందుతుంది." కమలమ్మ కళ్లు ఎర్రబడి మనస్సు భగభగ మండింది. ఆ వుత్తరం చదవగానే. 'ఎంత పొగరు. ఎంత తల బిరుసుతనం' అని తిట్టుకుంటూ ఆ వుత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చించి కిటికీలో నుంచి బయటపారపోసింది.

కూతురి దగ్గరకొచ్చి "ఏమే, భానూ, నీకెంత పొగరే - చదువుకుని వుద్యోగం చేసుకుంటున్నానని అహంభావమా? అల్లుడికి అట్లాగేనా వుత్తరం రాయడం? నిన్ను చదివించడం మాదే తప్పు."

"చాల కరెక్టుగా చెప్పావమ్మా! నువ్వు చెప్పింది నూటికి నూరుపాళ్లు రైటు. నిజం. నేను చదువుకుని వుద్యోగం చేసుకుంటూ నా సంపాదన అనేది లేక రేపటి రోజు ఎట్లా గడుస్తుందా. అని బాధపడుతూంటే - పోనీ కనీసం అన్నానికైనా లోటు వుండదని. నువ్వు నాన్నతో రాజీపడినట్లు నేను ఆయనతో రాజీపడి వుంటే దాన్ని...."

"భానూ చచ్చిపోయిన వాళ్ళని గురించి చెడ్డగా మాట్లాడకు."

"మనుష్యులు చచ్చిపోయినంత మాత్రాన వాళ్ళు చేసిన అన్యాయాలు. అక్రమాలు చచ్చిపోతయ్యా అమ్మా- అమ్మా నిన్నొకటి అడుగుతాను సరిగ్గా సమాధానం చెప్తావా?"

# తారుమారు

ఓంకారం చేస్తూ గజేంద్ర మోక్షంలా
దూసుకువచ్చిన ఆధ్యాత్మిక అనుకంప
ఆదిమధ్యాంత రహితంగా అల్లల్లాడి
చెట్లకింద ఆరవేసిన ఆకలిని
చిందరవందర చేసిపోయింది
పోతూ పోతూ భయంకరంగా పేలి
పంచభూతాల్లో లీనమైంది—

గాలికి వచ్చిన కంప గాలికి పోయింది
నీటికి తేలిన బుడగ నీటికే పగిలింది—

చీలి పేలికలైన ఆకల్ని ఓరచూసి
బిలబిలమంటూన్న ఆశల్ని చేరదీసి
జెండాలుగా ఎగరేసి రెండో పండుగన్నారు
మొదటి నైవేద్యం దొరకని జనార్ధనులు—

పాపం ఆకలి!
నేలకు దూరమై గాలికి భారమై
ప్రభంజనాల చరుపులమధ్య
ఆర్తత్రాణ పరాయణుల అరపుల మధ్య
ఆశ్రయంకోసం విలవిలలాడుతూ వుంటే
స్వర్గానికి నిచ్చెనలు వేసే సుడిగాలి ఈల పాట
ఆకలిని ఆధ్యాత్మికరించే జాలరి జాలిపాట—

ప్రజాస్వామ్య గుడారంలో పాతాళహోమం
అభయహస్తాల స్వాహాకారంలో ఆశల నరమేధం—
ఈసారి కత్తులు మెడల్ని నరుకుతాయో
మెడలే కత్తుల్ని విరగ్గొడతాయో చూడాలి
ఏ గాలికీ మెడలు వంచని ప్రాణాలు కొన్ని
తూర్పుగాలిని గుండెలనిండా ఊపిరిపట్టి
అరుణోదయాల్ని కంఠనాళాల్లో బిగపట్టి
దీపస్తంభాల్లా దశదిశలా మెరుస్తున్నాయి—
పోటెత్తిన కిరణాల రాణువలా వేకువ
చీకటికోటలో పాగావేసి పాడుతూంది—

—జ్వాలాముఖి

కూతురు తనని ఇంకా ఎట్లాంటి మాటలతో బాధిస్తుందోనన్న భయంతో ఆమె అడిగిన ప్రశ్నకు జవాబివ్వకుండా కూతురి మొహం వంక మౌనంగా చూస్తూ పూరుకున్నది.

"అమ్మా ఎనిమిది సంవత్సరాలు నిన్ను కాపురానికి తీసికెళ్ళకుండా ఇంకొకత్తెను వుంచుకుని నిన్ను బాధపెట్టిన నాన్న కాళ్ళమీద పడి ఆయనతో కలిసి జీవితాన్ని గడిపావే. ఎందుచేత? తినడానికి తిండి లేక బ్రతికే దారిలేకనేగా! హోటలులో పనిచేస్తూ నిన్ను పోషిస్తున్న తాతయ్య చచ్చిపోగానే "రేపటి రోజు యెట్లా గడుస్తుందా" అన్న పరిస్థితిలోనే కదా నాన్నను వెతుక్కుంటూ వెళ్ళావు....?"

"ఉత్త కూడుగుడ్డ కోసరం కాదే నేను మీ నాన్న దగ్గరకు వెళ్ళింది. ఆడది వుండవలసినచోటు ఆమె భర్తదగ్గరేనే! అందుకే వెళ్ళానే....!"

"అబద్ధం చెప్పకమ్మా. నువ్వే ఒకసారి మా నాన్న చచ్చిపోయిన తరువాత వాళ్ళింట్లో, వీళ్ళింట్లో వంటలు చేసుకుని బ్రతుకుదామని చూశానని. నీ యౌవనం. అందంమీద యెంతమందో మగాళ్ళ కళ్ళు పడి చెరచడానికి చూశారని. పని చేసుకోకపోతే తిండికి వెతుక్కోవలసి వచ్చిన పరిస్థితుల్లోనే నాన్నగారి కాళ్ళు పట్టుకుని కనీసం దాసీదానిగానైనా వుండనివ్వమని కాళ్ళమీద పడ్డానని చెప్పావే. మరిచిపోయావా?...."

"ఏదో పొరపాటున చెప్పాను. అవన్నీ నీతో ఎందుకు చెప్పానా అని ఇప్పుడు నన్ను నేనే తిట్టుకుంటున్నాను."

తల్లి చెప్పిన సమాధానానికి భానుమతికి నవ్వు వచ్చింది

"నాకుమల్లే నువ్వు పెద్ద చదువు చదువుకుని ఏదైనా ఆఫీసులో పనిచేసూ నెలకు వెయ్యి రూపాయలు సంపాదిస్తున్నట్లయితే నాన్నే నిన్ను వెతుక్కుంటూ వచ్చి వుండేవాడు."

కమలమ్మ ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయింది.

రేపటి భోజనానికి దారేమిటనే స్థితిలోనే తను భర్తను వెతుక్కుంటూ వెళ్ళింది. అగ్నిసాక్షిగా భార్యగా స్వీకరించిన తనని పుట్టింట్లో వదిలేసి ఎవత్తెనో వుంచుకున్నాడు తన భర్త. తన తండ్రి చనిపోయి దిక్కులేని స్థితిలో భర్త దగ్గరకు వెళ్ళింది తను. తను వెళ్ళేవేళకి వుంచుకున్నామె చచ్చిపోయింది. వెతుకుతున్న తీగె కాలికి అడ్డం పడినట్లుగా ఆయనకు ఆడ తోడు కావాల్సి వచ్చింది. పిలవకుండా వచ్చిన తనని ఏదో జాలిచేత ఏలుకునేవాడిలాగా ఏలుకునేందుకు ఒప్పుకున్నాడు ఆ మహానుభావుడు. తను ఆకలితో బాధపడుతూ తిండికి బాధపడిన రోజులు గుర్తుకొచ్చి కూతురు చెప్పింది నిజమేనేమోనన్న సందిగ్ధావస్థలో ఆలోచిస్తూ కూతురడిగిన ప్రశ్నకి సమాధానం చెప్పకుండా మౌనంగా వుండిపోయింది కమలమ్మ

పెళ్ళి చేసుకున్న భర్త ఇల్లు దొరకగానే తీసుకెడతానని ఎన్నాళ్ళకీ రాకపోయేసరికి తండ్రి వెళ్ళి చూసి వచ్చి అల్లుడు వేరే ఇంకొకత్తిని వుంచుకున్నవిషయం కూతురికి చెప్పకుండా రహస్యంగానే వుంచాడు. ఎవరో దూరపు బంధువుద్వారా కమలమ్మకి తెలిసి తనలో తనే కుమిలిపోయింది. మొదట్లో బాధపడినా కాలక్రమేణా పగగా మారినా యిప్పుడు కమలమ్మకి గుర్తు కొస్తున్నది. కూతురు మాదిరిగా తను చదువుకుని వుద్యోగం చేసుకుంటూ తన కాళ్ళమీద తను నిలబడగలిగిన స్థితిలో వున్నట్లయితే యెవత్తెనో వుంచుకున్న మొగుడి కాళ్ళమీద పడివుండేది కాదేమో నన్న ప్రశ్న మొట మొదటి సారిగా తల యెత్తింది. అయినా కూతురి ముందు తన ఓటమి వొప్పుకోవడం యిష్టం లేకపోయిందా అభిమానవతికి.

"ఏం, అమ్మా మాట్లాడవేం?"

"నువ్వు చేసే వాదన సమంజసం

గాను, న్యాయంగాను వుంది తల్లీ. నేను కాదనడంలేదు. ఉత్త అన్నం మాత్రమే ఆడదాని జీవిత లక్ష్యం కాదమ్మా - స్త్రీగా పుట్టిన ప్రతి ఒక్కరు భర్తతో కలిసి జీవిస్తేనే ఆ స్త్రీకి రక్షణ వుంటుందమ్మా...."

"అవునమ్మా. ఆ మాట నేను ఒప్పుకుంటాను. భర్త భర్తగా వుండి, తన భార్యకు రక్షణ ఇస్తేనే కదమ్మా ఆ సూత్రం వర్తిస్తుంది. పోనీ, కనీసం మానవత్వం కలిగిన మనిషిగా వున్నా అటువంటి భర్త నీడలో చల్లగా బతకకల్గుతుంది."

"నువ్వు క్షమించచ్చునుగా ?"

"ఓ.. తప్పకుండా క్షమిస్తాను. అది ఎప్పుడు ? జరిగినదానికి నిజంగా పశ్చాత్తాపపడి క్షమించమని అడిగే వాళ్ళను తప్పకుండా క్షమించవచ్చును. ఈ ఆరు సంవత్సరాలుగా లేని పశ్చాత్తాపం ఇప్పుడు ఎట్లా ఎక్కడ నుంచి పుటుకొచ్చింది ? ఆఫీసులో ఏదో దొంగతనం చేసి పట్టుపడి వుద్యోగం పోగొట్టుకుని తిండికి గతిలేక వుపవాసాలతో బాధపడుతున్నాడు. వెంటనే నెలకు వెయ్యిరూపాయలు తెచ్చుకునే భార్య గుర్తుకురాకేం చేస్తుంది ?"

కమలమ్మకి కూతురు జవాబు వినగానే నోటమాటరాక ఆశ్చర్యంతో కూతురువేపు చూస్తూ వూరుకుంది.

తల్లితో ఇంకే విధంగాను మాట్లాడడం ఇష్టం లేనిదానికిమల్లే భానుమతి అక్కడ నుంచి లోపలికెళ్ళి బట్టలు మార్చుకుని ఆఫీసుకి బయలుదేరబోతూండగా "భానూ ఇది చిన్న విషయం కాదమ్మా. జీవిత సమస్య. ఏదో ఆవేశంలో తొందరపడి ఒక నిర్ణయానికి వచ్చి తరువాత జీవితం అంతా కన్నీళ్ళు కారుస్తూ వుండద్దమ్మా-నా మాట విను" అంటూ కూతురికి సలహా యిచ్చింది.

తల్లి మాటలు భానుమతికి చిరాకు కలిగించినవి. బాధగా నుదురు రాసుకుంటూ "అమ్మా నే చెప్పేది శ్రద్ధగా విను-ఇప్పుడు కాలం మారింది. నువ్వు జీవించిన కాలం వేరు. ఇప్పుడు మేము జీవించే కాలంవేరు. నాలాంటి ధైర్యంగల ఏ కొద్దిమందో మాత్రమే ఇటువంటి తీర్మానానికి రాగలుగుతున్నారు. మిగిలినవాళ్ళు మారలేదు తరతరాలుగా ఆడపిల్లలకు నీ మాదిరిగా నూరిపోసిన నీతుల ఫలితంగా, భయం పిరికితనం వల్ల సమాజానికి భయపడి భర్త యెటువంటి వాడైనా వాడే గతని దేవుడల్లే కొల్చి పూజిస్తున్నారు. మన ఆడవాళ్ళలో మార్పు రావడానికి యింకా చాలా కాలం పడుతుంది. అప్పుడే నాబోటివాళ్ళు


KANTA CHAP

రంజాన్ పండుగ సందర్భంలో బోంబే డైయింగ్ వస్త్రములు ధరించి, అంతులేని ఆనందాన్ని పొందండి. సరిక్రొత్త రకాలు, సుల్‌జోన్ టెక్సురైజ్డు సూటింగ్స్, షర్టింగ్స్, టిష్‌లాన్ శారీస్, డ్రెస్ మెటీరియల్సు ఆకర్షణీయమైన డిజైన్లలో సరిక్రొత్త స్టాకు వచ్చినది.

నేడే ఖరీదు చేయండి

బోంబే డైయింగ్ షోరూం

'శ్రీ లక్ష్మి', కొత్తగూడెం.

తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండ చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇది ఇంత ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారి లోపం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అవి ఎంత తొందరగా తొలగిపోతుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలిట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

# WANTED

## 1. Banking 2. Accountancy


కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం Banks యందు, వాణిజ్య శాఖలందు, ఇతర శాఖలందు, Accountants, Cashiers, Clerks మొదలగు ఉద్యోగములుచేసి నెలకు రు. 450 to రు. 700 వరకు జీతం పొందుటకుగాను Banking, Accountancy 2 నెలల శిక్షణ కొరకు స్త్రీ, పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. విద్యార్హత S.S.C., Inter to డిగ్రీ పాస్ లేక ఫెయిల్ వయస్సు 15 సం॥ to 32 సం॥ ఉచితముగా భోజనము, వసతులు, పుస్తకములు ఇచ్చి రు. 150/— స్టయిఫండ్ రు. 250/— మెరిట్ స్కాలర్‌షిప్ ఇవ్వబడును. తీరిక సమయములలో Press Compose నేర్పబడును. Postal ద్వారా కూడా శిక్షణ కలదు.

పై ఉద్యోగముల శిక్షణకొరకు అప్లికేషన్ ఫారమ్ ఇతరములకు క్రింది అడ్రసుకు 27—8—80 లోగా 3 రూ. M. O. ద్వారాగాని, పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని వంపి పొందవచ్చును.

**Principal,**

**S.T.T.A.T. College,** Govt Regd. No. 60

Main Bazar, MANGALAGIRI-522 503, Guntur Dt.




చాలచోట్ల తల యెత్తుతున్నారు. నాలాంటి వాళ్ళ సంఖ్య యెక్కువ కాకూడదను కుంటే- అందుకు ఒక్కటె మార్గం. మగ వాళ్ళు మంచివాళ్ళుగా మారి స్త్రీలకు కావాల్సిన హక్కులను యివ్వాలి. త్రేతాయుగం నాటి హక్కులను మగవారు కోరకూడదు.




ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి

Address

**Jeevan Kalyan (B.D-8)**

(P. O) Katri sarai (Gaya)

నాకు ఆయనతో మనస్సు కలవదు. నేను ఆయనతో కలిసి వుండడం జరగనివని."

"అయితే ఎల్లకాలం యిట్లా వొంటరి జీవితం గడపడానికే నిర్ణయించుకున్నావా? నా తోడు నీకు యెల్లకాలం వుంటుందనుకుంటున్నావా? నాకు ముసలితనం వచ్చేసింది. ఒంట్లో బాగుండడంలేదు. ఏ క్షణాన రాలిపోతానో? నా తరువాత నీ జీవితానికి దారి ఏమిటని ఆలోచించావా?"

"ఇప్పుడు నీకేం అమ్మా? ఆరోగ్యంగానే వున్నావుగా! వూరికే నన్ను భయపెట్టకు."

"పసిపిల్లలా మాట్లాడకు. నేనడిగిన దానికి సరిగా జవాబు చెప్పు."

"ఇదిగో చూడమ్మా. అంత తొందరగా నువ్వు భయపడుతున్నట్లుగా ఏమీజరగదు. అట్లా ఏదైనా జరిగినా నువ్వు భయపడుతున్నట్లుగా నాకేమీ దిగులులేదు. ఇప్పుడు ఆడవాళ్ళకి - చదువుకునే వాళ్ళకు వుద్యోగాలు చేసుకుంటూ ఒంటరిగా వుండవలసి వచ్చే వాళ్ళకోసం ఎన్నో హాస్టల్సు వున్నాయి. నువ్వు చచ్చిపోయిన తరువాత ఏదైనా హాస్టలులో చేరుతాను. నా గురించి నువ్వేమీ బెంగపడక్కరలేదు. దయచేసి ఇంక ఆ విషయాన్ని గురించి మాట్లాడకు. నా తీర్మానాన్ని ఏ సందర్భంలోను నేను మార్చుకోను. ఇంకేదైనా సంగతులుంటే మాట్లాడు. ఆ.... అన్నట్లు మరచేపోయాను. ఇవ్వాళ టిఫిన్ ఏం చేస్తున్నావు?"

"నా బొంద.... నీది ఆడజన్మే కాదే. నీకసలు జాలనేదే లేదే! ఒక్క కన్నీటి బొట్టుకూడా రాదే నీ కంటినుంచి."

"అమ్మా.... అమ్మా.... అబద్ధం చెప్పకమ్మా. పెళ్ళి అయి నీ అల్లుడి నిజరూపం బయటపడ్డప్పుడు అహోరాత్రులు ఏడుస్తూనే వుండేదాన్నే. అది అప్పుడే మర్చిపోయావా? నేను ఏడవడం చూసి నువ్వు ఏడిచేదానివే. నేను ఏడిస్తే నువ్వు ఏడుస్తావని తెలిసికూడా నన్ను అదుపులో పెట్టుకోలేకపోయానే! ఏడిచేడిచి ఇంక ఓపికలేక మనసుని రాయిగా మార్చుకున్నాను. ఇప్పుడు ఎటువంటి పరిస్థితిలోను నా కళ్ళనుంచి ఒక్క కన్నీటిబొట్టుకూడా రాదు. ఇన్ని సంవత్సరాలనుంచి ఎంతో వోర్పుతో నా జీవితాన్ని సరిదిద్దుకున్నాను. అమ్మా యింకోటి చెప్పనా...."

కూతురు తన్ని యింకేరకంగా యెత్తిపొడుస్తుందోనని భయపడుతున్నది కమలమ్మ.

"ఉత్త కడుపు కోసం భర్త మీద ఆధార పడడం వల్లనే మన్ని అంత నీచంగా చూస్తున్నారు. వీళ్ళకి బానిస మనస్తత్వం ఏర్పడుతున్నది. స్త్రీ ఆర్థికంగా భర్తమీద ఆధారపడనిదైతే అన్యాయాన్ని ధైర్యంగా యెదుర్కొంటుంది. నువ్వు నిసొంత కాళ్ళమీద నిలబడేశక్తి లేకనే నీ విలువ, మర్యాద, గౌరవం అన్నీ మూటగట్టి అవతల పెట్టి, వెళ్ళి నాన్న కాళ్ళమీద పడ్డావని తల్చుకున్నప్పుడు నా రక్తం వుడికిపోతున్నది...."

ఆ పైన కూతురి మాటలు వినే యిష్టం లేని దానికిమల్లే అక్కడనుంచి దొడ్లోకి వెళ్ళిపోయింది.

తలి లోపలికి వెళ్ళిపోగానే భానుమతికి చంద్రుడు జ్ఞాపకం వచ్చాడు. తను విడాకులు తీసుకోగానే తన్ను పెళ్ళిచేసుకోబోతున్నాడు చంద్రుడు. అందుకు తల్లి ఒప్పుకుంటుందో లేదోనని సందేహంగానే వుంది. అమ్మ ఒప్పుకోదని తన మనస్సు బల్లగుద్దినట్టు చెబుతోంది. విడాకులనేటప్పటికె అదిరిపోయి ఏడుస్తూ కూర్చున్నది. తను మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నట్లు చెప్తే గుండె ఆగి ఇప్పుడే చచ్చిపోతుంది. తను ఏం చేయాలి? ప్రస్తుతానికి అమ్మకి చెప్పకుండా వుంచడమే మంచిది, అనుకుంది. సమయం వచ్చినప్పుడు తను చెప్పడమూ, అమ్మ వొప్పుకోవడమూ తప్పదనే నమ్మకంతో వుంది. ●